జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 3 జూన్ 2026 పేజీలు : 14



2 లో..

బిఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

# ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతాం

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్గొండ జిల్లా, కనగల్ మండలం, ధర్వేశిపురం లో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని మోడల్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. తాను మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దేవాలయ అభివృద్ధికి అన్ని రకాల సహాయ, సహకారాలు అందిస్తున్నట్లు వెల్లడించారు.



9 లో..

## క్రీడాకారులకు క్రికెట్ కిట్టు అందజేత




**ఆలేరు జూన్ 2 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శర్బనాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గ్రామ సర్పంచ్ మోగుల గాని నరసయ్య క్రీడాకారులకు క్రికెట్ బ్యాట్లు , బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అంగడి బిక్షపతి టెన్నిస్ బాల్ కిట్టు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు కార్తీక్, క్రాంతి, సాయి కుమార్, సాత్విక్, హేమంతు, ఉపేందర్, సురేష్, సాహితు, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాల సమస్య స్పందించిన కౌన్సిలర్

**హాలియా,జూన్2(ప్రజా జ్యోతి)**

హాలియా మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డు పరిధిలోని రైతు వేదిక ముత్యాలమ్మ గుడి రామచంద్ర నగర్ లోని వీధిలైట్లు సమస్య గురించి వార్డు కౌన్సిలర్ నకిరేకంటి అన్నపూర్ణ సైదులు దృష్టికి తీసుకురావడం జరిగింది.సమస్య దృష్టికి వచ్చిన వెంటనే వీధిలైట్లను మంగళవారం వేయించడం జరిగింది.వార్డు ప్రజలు కౌన్సిలర్ అన్నపూర్ణ సైదులు కు ధన్యవాదాలు తెలిపారు.అలాగే ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ రెండవ వార్డ్ లో ఉన్న ఎటువంటి సమస్యలను అయినా తన దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి మీ అందరిని కలుపుకుపోతూ మన వార్డులోని సమస్యలను పరిష్కరించుకుందాం అని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు.



## శాంతి భద్రతలకు విగాదం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు



2 లో..

పోలీసు దర్యాప్తు, కేసుల చేదనలో పోలీస్ శాఖ అత్యంత సాంకేతికత, ఆధునిక పద్ధతుల్లో ప్రణాళిక ప్రకారం పని చేస్తుందని తప్పులు, నేరాలకు పాల్పడితే త్వరితగతిన కేసులు చేదించి, సాంకేతికత ఆధారాలు, బలమైన సాక్షాదారాలతో కేసుల్లో నిందితులకు త్వరితగతిన శిక్షలు అమలు అయ్యేలా పోలీస్ శాఖ కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు.

## సాధించుకున్న రాష్ట్ర అవతరణ ఉద్దేశాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**



2 లో..

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**సంస్థాన్ నారాయణపురం,**

జూన్ 02, (ప్రజాజ్యోతి): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలను నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ జెండా, జాతీయ పతాకాన్నీ ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కెసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగిన తీరును బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య, వావిళ్ళపల్లి మాజీ సర్పంచ్ జక్కర్తి పాపయ్య, జనగాం మాజీ ఎంపీటీసీ పెంటయ్య, నాయకులు మన్నె ఇంద్రసేనారెడ్డి, వడ్డేపల్లి రాములు సాగర్, తెలంగాణ బిక్షం, చిలువేరు లారీ బిక్షం, జెక్కడి ఆదిరెడ్డి, రాచకొండ గిరి, తరుణ్ నాయక్, అంతటి భాగ్యలక్ష్మి, ఉప్పల శ్రీనివాస్, చిలువేరు సైదులు, రాసాల వెంకటేశం, ఉప్పల ఆంజనేయులు, బొమ్మ గోనీ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సాధించుకున్న రాష్ట్ర అవతరణ ఉద్దేశాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

నల్గొండ జూన్ 02(ప్రజాజ్యోతి ప్రతినిధి): రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు, ఆశయాల కనుగుణంగా సాధించుకున్న రాష్ట్ర అవతరణ ఉద్దేశాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా మంగళవారం ఆయన ప్రత్యేక అధికారిగా నల్గొండ జిల్లా పరిషత్తు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రంగాలలో అభివృద్ధి, సంక్షేమాలను సాధించేందుకు తద్వారా ప్రజలు సుభిక్షంగా ఉండేందుకు రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందని, ఈ లక్ష్యాల సాధన కోసం జిల్లాలోని ఉద్యోగులందరూ పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. దీనివల్ల అభివృద్ధి, సంక్షేమ పథకాలు కింది వరకు వెళ్లడమే కాకుండా, జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందినప్పుడే రాష్ట్ర అవతరణ ఉద్దేశం నెరవేరుతుందని తెలిపారు. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు.



జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఆర్ .దశరథ నాయక్, ఆర్ డివో వై. అశోక్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, పలువురు జిల్లా అధికారులు, ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు. కాగా నల్గొండ ఆర్డీవో కార్యాలయంలో నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

# శాంతి భద్రతలకు విగాదం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

- తప్పుడు ప్రవర్తన, నేర ప్రవృత్తి ఉన్నవారిపట్ల ఉపేక్షించం.
- సాంకేతికత, ఆధునిక పద్ధతుల్లో పోలీసింగ్.
- వేగంగా కేసుల చేదన, దర్యాప్తు.
- నేరాలకు పాల్పడితే త్వరితగతిన శిక్షలు తప్పవు.
- ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో పోలీస్.
- బాధితులు ఏ సమయంలోనైనా పోలీస్ సహాయం కోసం 100, 112 నంబర్లకు ఫోన్ చేయవచ్చు.

## తుంగతుర్తి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ నర్సింహ ఐపీఎస్

**తుంగతుర్తి, జూన్ 2,(ప్రజా జ్యోతి):**

పోలీసు దర్యాప్తు, కేసుల చేదనలో పోలీస్ శాఖ అత్యంత సాంకేతికత, ఆధునిక పద్ధతుల్లో ప్రణాళిక ప్రకారం పని చేస్తుందనీ తప్పులు, నేరాలకు పాల్పడితే త్వరితగతిన కేసులు చేదించి, సాంకేతికత ఆధారాలు, బలమైన సాక్షాదారాలతో కేసుల్లో నిందితులకు త్వరితగతిన శిక్షలు అమలు అయ్యేలా పోలీస్ శాఖ కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. జిల్లాలో పోలీస్ స్టేషన్ల వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం తుంగతుర్తి పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్ సిబ్బంది గౌరవ వందనంతో ఎస్పీ కి స్వాగతం తెలిపారు. పోలీస్ కవాతు, పోలీస్ సామాగ్రి పరిశీలించి సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో కలిసి స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పనితీరును తనిఖీ చేశారు. ఫిర్యాదుల నిర్వహణ అంతర్జాలం నమోదు పరిశీలన చేసి ఫిర్యాదుదారులకు భరోసా కల్పించాలని ఫిర్యాదులపై వేగంగా దర్యాప్తు చేయాలని సూచించారు. అనంతరం స్టేషన్ లో నిర్వహిస్తున్న వివిధ రకాల రికార్డ్స్ ను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు సలహాలు సూచనలు అందించారు. స్టేషన్ పరిధిలో ఉన్న సస్పెక్ట్ షీట్స్, రౌడీ షీట్స్ విలేజ్ హిస్టరీ సీట్స్ ను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ శ్రీశీ జరుగుతున్న పనితీరుపై డిఎస్పి, సీఐ స్థాయి అధికారులు నిరంతరంగా పర్యవేక్షణ చేయాలి అన్నారు.

నేనుసైతం కార్యక్రమంలో భాగంగా సీసీటీవీ కెమెరాలు పెట్టుకునేలా ప్రజలను ప్రోత్సహించాలని, కమ్యూనిటీ పోలీసింగ్ నిర్వహిస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు బాధితులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. తప్పుడు ప్రవర్తన, నేర ప్రవృత్తి ఉన్న వారి పట్ల పోలీస్ శాఖ ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించదని హెచ్చరించారు. ఎవరైనా ప్రజలను ఇబ్బందులకు గురి చేసినట్లయితే అలాంటి వారిపై రౌడీషీట్ నమోదు చేసి పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. పోలీసు దర్యాప్తులో సాంకేతికత ఆధునికత పద్ధతులు అవలంబిస్తున్నామని అన్నారు. శాంతి భద్రతలకు ఎవరైనా విగాదం కలిగించిన, ప్రజలకు ఇబ్బందులు కలగజేసిన అలాంటి వారిపట్ల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సమస్యలపై బాధితులు పోలీస్ సహాయం కోసం డయల్ 100, డయల్ 112 కు ఏ క్షణంలోనైనా ఫోన్ చేయవచ్చుననీ, ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి బాధితుల ఇంటి వద్దకే వెళ్లి ఫిర్యాదులు స్వీకరించి కేసులు నమోదు చేసి కేసు పత్రాలు అందిస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నామని, అరైవ్ అలైవ్ లో రోడ్డు భద్రత ఉద్యమం కార్యక్రమం తో ప్రతి గ్రామానికి వెళ్లి రోడ్డు భద్రత ప్రమాదాల నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామన్నారు. ప్రస్తుత




సమాజంలో గాంజాయి యువతను పీడిస్తున్నదనీ దీనిని నిర్మూలించడానికి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. గతంలో గంజాయి సంబంధిత కేసుల్లో ఉన్న వారిపై నిఘా ఉంచామని, ప్రతినెల వారి స్థితిగతులు పరిశీలిస్తున్నామనీ తెలిపారు. మహిళల భద్రతలో అధిక ప్రాధాన్యత ఇస్తూ సైబర్ మోసాల పై ప్రత్యేక సాంకేతికతతో సైబర్ మోసాలను చేయిస్తున్నట్లు తెలిపారు. సైబర్ మోసాలకు గురికాకుండా ప్రజలు చైతన్యవంతం అవ్వాలనీ, అపరిచితులు ఏదైనా ఆశ చూపితే నమ్మి డబ్బులు చెల్లించటం కానీ బ్యాంకు వివరాలు తెలపడం కానీ చేయకూడదన్నారు. ప్రజలకు భద్రత కల్పించడం దొంగతనాలు నివారించడంలో భాగంగా పోలీస్ సిబ్బంది రాత్రింబవళ్లు పటిష్టంగా పనిచేస్తున్నారన్నారు.
నకిలీ విత్తనాల పట్ల రైతన్నలు అప్రమత్తంగా ఉండాలి వర్షాభావ పరిస్థితులకు తగ్గట్టుగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ సీజన్లో వరి ధాన్యం ఎక్కువగా పండిందని కొనుగోలు కేంద్రాలలో రైతులకు రక్షణ కల్పించామని తెలిపారు. గ్రామాలలోకి వచ్చి విడి విత్తనాలు అమ్మే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, నకిలీ విత్తనాల వల్ల నష్టం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో డిఎస్పి ప్రసన్నకుమార్, నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, తుంగతుర్తి ఎస్సై క్రాంతికుమార్, నూతనకల్ ఎస్సై నాగరాజు, మద్దిరాల ఎస్సై వీరన్న, డిసిఆర్బి ఎస్ఐ యాకూబ్, ఆర్ఎస్ఐ అన్వర్, డి సి ఆర్ బి సిబ్బంది అంజన్ రెడ్డి శేఖర్ రెడ్డి, సిసి సందీప్, టెక్నికల్ టీం కానిస్టేబుల్ సుమన్, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.



# జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్




**తుంగతుర్తి, జూన్ 2, (ప్రజా జ్యోతి):**

తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ జిల్లా టియుడబ్ల్యుజే(ఐజేయు) ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అక్రిడేషన్ కమిటీ మెంబర్ శంకరమంచి రవీందర్ శర్మ తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ చేతుల మీదుగా జిల్లా అక్రిడేషన్ కార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ శర్మ మాట్లాడుతూ... అక్రిడేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించడం హర్షదాయకమని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టి యు డబ్ల్యూ ఐజేయు యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందని ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారం అయ్యాయని అన్నారు. రానున్న కాలంలో జర్నలిస్టు హక్కుల కోసం యూనియన్ మరింత పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా అక్రిడేషన్ కార్డుల పంపిణీ వేగవంతం చేయడానికి కృషి చేసిన యూనియన్ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అక్రిడేషన్ కార్డులు అర్హులైన జర్నలిస్టులందరికీ అందుతాయని అన్నారు. అక్రిడేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం సాగుతుందని అన్నారు. జర్నలిస్టులు తాము పొందిన అక్రిడేషన్ కార్డు సద్వినియోగం చేసుకుని మంచి జర్నలిస్టుగా గుర్తింపు పొందాలని కోరారు.

# తెలంగాణ ఉద్యమ కారుల ఆకాంక్షలను నెరవేర్చాలి

## 2009 ఉద్యమకారుల డిమాండ్

**తుంగతుర్తి జూన్ 2 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని 2009 తెలంగాణ ఉద్యమకారులు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని రాష్ట్రం సిద్ధించడం కోసం అనేక త్యాగాలు చేసి పోరాడిన ఉద్యమకారులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు.రాష్ట్ర సాధనలో ఎందరో యువకులు ఆత్మ బలిదానాలు చేసుకున్నారని అనేకమంది ఉద్యమ సమయంలో తెలంగాణ ఉద్యమకారులపై కేసులు నమోదయి జైలుకు కూడా వెళ్లారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి సరైన న్యాయం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కాలయాపన చేసి చివరికి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు కేశవరావు కమిటీ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. తెలంగాణ ఉద్యమములో వంట వార్పు, రోడ్ల దిగ్బంధన, తెలంగాణ ధూమ్ ధామ్ తదితర కార్యక్రమాలు చేసి తెలంగాణ ప్రజలను చైతన్యవంతులు చేసిన పాత్ర మరువలేనిదని అన్నారు. ఉద్యమ సమయంలో అనేక మంది యువకులు పోలీసుల దెబ్బలు తిని జైలు కూడా వెళ్లారని అన్నారు.రాష్ట్ర సాధించిన అనంతరం ఉద్యమకారుల బతుకులు బాంచన్ బతుకులుగా మారాయని అన్నారు ఇప్పటికే అనేకమంది తెలంగాణ ఉద్యమకారులు వివిధ జబ్బులతో అనారోగ్యాలతో



మరణించారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తెలంగాణ ఉద్యమంలో అమరులైన కుటుంబాలతో పాటు ఉద్యమంలో క్రియాశీలకమైన వారిని గుర్తించి వారికి నెలకు 25 వేల పెన్షన్, మరియు 250 గజాల ఇంటి స్థలము, ప్రతి ఉద్యమకారుడికి ఉచిత బస్సు పాస్ సౌకర్యం, హెల్త్ కార్డు కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే తెలంగాణ ఉద్యమకారుల కోసం పది వేల కోట్లతో సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని కోరారు. అందులో ఉద్యమ సమయంలో జైలు పాలే మరణించిన తెలంగాణ అమరులకు ఇంటికొక ప్రభుత్వ ఉద్యోగం, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జేఏసీ ఉద్యోగ కారుల గౌరవాధ్యక్షులు పాలవరపు సంతోష్, నాయకులు ఎండి నసీరుద్దీన్, దుగ్యాల రవీందర్రావు, ఎల్లబోయిన బిక్షం, కటకం వెంకన్న, ఎండి జానీ, బిడిద రాములు, బానోతు భగవాన్, చెన్నా రామ్మూర్తి, శీలం మల్లయ్య, చింతకుంట్ల వెంకన్న, గులోతుపాపులు, యాకయ్య, దేశ మల్ల భాగ్యమ్మ, సుధాకర్ రెడ్డి, పుల్లయ్య, కాసం మల్లయ్య, ఆకారపు రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు పండ్లు జ్యూస్ పంపిణి

**భువనగిరి,రూరల్ జూన్2 (ప్రజాజ్యోతి)**

భువనగిరి,మండలం అనాజ్ పూర్,గ్రామం లో వేసవి శిబిరం సందర్బంగా జిల్లా యువజన,వేసవి క్రీడా శిక్షణా శిబిరము-2026 యు పి ఎస్,అనాజీపురం క్రీడా మైదానం లో 32 వ రోజు సాయంత్రం సమయంలో రాష్ట్ర క్రీడా యువజన మరియు క్రీడల ఆద్వర్యంలో మండల ప్రాధమిక పాఠశాల నందు,ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం ఖో-ఖో క్రీడా ఉచిత శిక్షణ 32 వ రోజు సందర్భంగా క్యాంపు లో పాల్గొన్న,80 మంది క్రీడాకారులకు,అరటిపండ్లు బిస్కెట్ లు,జ్యూస్ పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్బంగా దొమ్మట సత్యనారాయణ,మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో



కూడ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.అదే విధంగా క్రీడాకారులకు తన సహకారం ఎప్పటికి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో మేకల సదానందం,రాము, శీల,పరశురాం ఆంబోజు మల్లేష్,క్యాంపు నిర్వహణ అధికారి (కోచ్) పిట్టల అంజయ్య, సాయినాథ్, నానాపురం ఇంద్రయ్య,ఆశా వర్కర్,పుష్ప,గణేష్,గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో యువత బలిదానాల వల్లనే తెలంగాణ సిద్ధించింది...! - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



**మిర్యాలగూడ, జూన్ 02,( ప్రజాజ్యోతి )**



: కోట్లాది ప్రజల దశాబ్దాల ఆకాంక్ష,ప్రత్యేక తెలంగాణ అస్తిత్వం కోసం ఎందరో యువకుల ఆత్మ బలిదానాలతో రాష్ట్రం సిద్ధించిందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ) అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా అమరవీరుల స్తూపం వద్ద రాష్ట్ర సాధనలో ప్రాణాలర్పించిన అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరుల త్యాగాలు అమూల్యమైనవని, వారి ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేయాలని తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వానికి చేయూతనందిస్తూ, ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు, ఆర్డీవో రమణారెడ్డి, ఎంవిఐ చంద్రశేఖర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, కమిషనర్ నర్రా శ్రీజారెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్తు ఎత్తివేతకే రైతు డిస్కమ్... తాటికొండ సీతయ్య

## ధాన్యం సేకరణలో విఫలం

## తుంగతుర్తి లో బిఆర్ఎస్ శ్రేణుల నిరసన

**తుంగతుర్తి, జూన్ 2,(ప్రజా జ్యోతి):**

రైతులకు ఉచిత విద్యుత్తు ఎత్తివేసేందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 'రైతు డిస్కం' ప్రతిపాదన తెచ్చాడని బీఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ మాజీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య ఆరోపించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా పార్టీ కార్యాలయంలో జండా ఆవిష్కరణ చేసిన అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి తెలంగాణ చౌరస్తా వద్ద తెలంగాణ తల్లికి పూలమరలు వేసే నివాళులర్పించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు, చేతలకు ఏమాత్రం పొంతన లేదని పేర్కొన్నారు. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టమని, అలా పెడితే ఓట్లు అడగమని ప్రకటించిన రేవంత్‌రెడ్డి, ఒక్క విషయానికి సూటిగా సమాధానం చెప్పాలని, అది వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లకు మీటర్లు పెట్టడం లేదని చెప్పాలని, ట్రాన్స్‌ఫార్మర్లకు మీటర్లు పెడితే ఓట్లు అడగమని ప్రకటించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ఏర్పాటు తర్వాత కేసీఆర్.. కాళేశ్వరం, రివర్స్ పంపింగ్, 24 గంటల విద్యుత్తు సరఫరా, రైతు బీమా, రైతు బంధు వంటి కార్యక్రమాలతో రైతుల్లో ఆత్మస్థైర్యం నింపితే, రేవంత్ రెడ్డి తప్పుడు హామీలు, కుట్రలతో రైతులను నిండా ముంచుతున్నాడని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డికి రైతు సంక్షేమంపై ఏమాత్రం చిత్తశుద్ధి



ఉన్నా.. ట్రాన్స్‌ఫార్మర్లకు మీటర్లు పెట్టమని, రైతు డిస్కమ్ ఏర్పాటుచేయమని ప్రకటించాలని డిమాండ్ చేశారు.ధాన్యం సేకరణలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. లారీలు రావు, గన్నీ సంచులు లేవు, కొనుగోలు చేసిన ధాన్యం ఎక్కడ నిల్వ చేయాలో తెలియని దుస్థితి నెలకొన్నదని ధ్వజమెత్తారు. అదనపు తూకంతో రైతు క్వింటాల్‌కు రూ.23.89 నష్టపోతున్నాడని, ఈ లెక్కన కోట్లు పక్కదారి పట్టాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, గ్రామాల సర్పంచులు తప్పట్ల ఎల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, వెంకటమ్మ, రమేష్, నాయకులు సింహాద్రి, వెంకట్, రాములు, నాగయ్య, సోమన్న, దశరథ, గొపగాని శ్రీనివాస్ సోమేశ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు !




**మోత్కూరు, జూన్ 2 (ప్రజా జ్యోతి):**

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో మంగళవారం 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఎగుర వేశారు. మోత్కూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నూనముంతల విమల, ఎంపీడీవో బాలాజీ, సిడిపిఓ నాజీ, పోలీస్ ఇన్స్పెక్టర్ కే. వెంకటేశ్వర్లు, తాసిల్దార్ జ్యోతి, ట్రాన్స్కో ఏడిఈ బాలు నాయక్, ఏఈ ప్రభాకర్ రెడ్డి , ప్రభుత్వ వైద్య అధికారి హేమంత్ కుమార్, ఫైర్ ఎస్సై భీముడు, సింగిల్ విండో చైర్మన్ పి .వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మంజుల, హైస్కూల్ హెడ్మాస్టర్ అరవిందరాయుడు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రవీందర్, సబ్ రిజిస్టర్ వరప్రసాద్, ఎస్ టి ఓ కౌసల్య, ఎంఈఓ సత్యనారాయణ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ స్వామి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బి ఆదిరెడ్డి, చేనేత సొసైటీ అధ్యక్షుడు జల్ది రాములు, లైబ్రరీ కమిటీ అధ్యక్షుడు కోమటి మచ్చ గిరి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండుగోనీ రామచంద్రు లతో పాటు ఆయా గ్రామ పంచాయతీల వద్ద సర్పంచులు జాతీయ జెండాలను ఎగుర వేశారు. అమర వీరుల త్యాగాలను స్మరించుకున్నారు.

# గంజాయి డ్రగ్స్ బెట్టింగులను అరికట్టాలి

## యువత బానిసలుగా మారుతున్నారు

## మల్లారెడ్డిగూడెంలో సర్పంచ్ కు యువజన సంఘాల ఫిర్యాదు

**సంస్థాన్ నారాయణపురం,**

జూన్ 02, (ప్రజాజ్యోతి) : యువకులు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలతో పాటు బెట్టింగులకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని సంస్థాన్ నారాయణపురం మండలం మల్లారెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ అన్నం మల్లేష్ కు గ్రామ యువజన సంఘాల సభ్యులు ఫిర్యాదు చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామంలో యంగ్ స్టార్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు




మంగళవారం సర్పంచ్ కు వినతిపత్రం అందజేశారు. యువకులు మత్తు పదార్థాలకు గంజాయి డ్రగ్స్ కు అలవాటు పడి బెట్టింగులకు విలాసాలకు పాల్పడుతూ తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు. ఇప్పటి పలువురు యువకులు ఇలాంటి అలవాట్లకు గురై ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని తెలిపారు. పోలీసుల సహకారంతో గ్రామంలోని యువకులను సక్రమ మార్గంలో జీవించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మత్తు పదార్థాలు బెట్టింగుల వల్ల అప్పులపాలై కుటుంబాలు నష్టపోతున్నాయన్నారు. యువజన సంఘం నాయకుడు గంట నవీన్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.

# అసంపూర్తి రోడ్డు... గాయాల పాలవుతున్న ప్రజలు !

**మోత్కూరు, జూన్ 2 (ప్రజా జ్యోతి):**

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని జామ చెట్ల బావి నుండి కొండాపురం వరకు వెళ్ళు రోడ్డు కంకర తేలి అసంపూర్తిగా ఉండటంతో దీనిపై ప్రయాణించిన ద్విచక్ర వాహనదారులు తరచూ కిందపడి గాయాల పాలవుతున్నారు. మంగళవారం ఈ రోడ్డుపై ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న మన్నె శ్రీను అనే వృద్ధుడు కింద పడడంతో ఎడమ కంటి పై, ఎడమ కాలుకు గాయాలయ్యాయి. వృద్ధుడిని ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులు చికిత్స చికిత్స చేయించారు. నిత్యం ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్న ఆర్ అండ్ బి శాఖ అధికారులు రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని మన్నే చంద్రయ్య ,మన్నె నరసింహ, మన్నె వెంకటేశ్వర్లు కోరారు.



# సాయిగూడెం నూతన పంచాయతీ కార్యదర్శి గ్యార విజయకుమార్‌కు బీఆర్ఎస్ ఘన సన్మానం

**ఆలేరు జూన్ 2 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయిగూడెం గ్రామానికి నూతన గ్రామపంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన గ్యార విజయకుమార్ ని సాయిగూడెం బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శక పరిపాలన అందించాలని, గ్రామాభివృద్ధికి విశేష కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన కార్యదర్శి నాయకత్వంలో గ్రామంలో పారిశుద్ధ్యం, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో మరింత వేగం పెరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.నూతన కార్యదర్శి గ్యార విజయకుమార్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల సహకారంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసేందుకు కృషి చేస్తానని, గ్రామాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజని బాల్‌రాజ్, ఉదరి రాములు, బండి శ్రీనివాస్ ఇంజరాజు, కొండ చంద్రారెడ్డి, అంజద్, గోపు మహేందర్‌రెడ్డి, ముద్దేపాక లక్ష్మయ్య, ముద్దేపాక నరసయ్య, బొప్పాపురం వెంకటేష్, ముద్దేపాక నరేందర్, మక్బూల్, బొడ్డు మహేందర్, పిల్లిట్ల శేషాద్రి, కుండే మల్లేష్, ఆలేటి నరసయ్య, అల్వాల శాంతికుమార్, ఆలేటి కర్ణాకర్, బోగారం మురళి, మైల శ్రావణ్ కుమార్, గంగాధరి ఉప్పలయ్యతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పరిశీలన

## రూలర్ జోన్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి



**ఆలేరు జూన్ 2 ( ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం మాటూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న 33/11 కేవీ సబ్ స్టేషన్ పనులను రూలర్ జోన్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి మంగళవారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ సబ్ స్టేషన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు . ఈ కార్యక్రమంలో భువనగిరి జిల్లా ఎస్పీ సురేష్,డి ఈ వెంకటేశ్వర్లు, ఆలేరు ఏ డి ఈ వీర్య నాయక్, కన్స్ట్రక్షన్ డి ఈ రవీందర్, ఏ ఈ అనిల్, మోట కొండూరు ఏఈ సుజన్, తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ కోర్టులో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

## జాతీయ జెండాను ఆవిష్కరించిన సబ్ జడ్జి కే. సురేష్

**కోదాడ టౌన్, జూన్ 2 (ప్రజా జ్యోతి):**

కోదాడ కోర్టు ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ




వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ జడ్జి కే. సురేష్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన కోర్టు సిబ్బందికి, న్యాయవాదులకు, ప్రజలందరికీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చట్టసభలతో పాటు న్యాయవ్యవస్థలోనూ తెలంగాణ సాధించిన ప్రగతిని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కే. భవ్య, ఫస్ట్ ఏడీఎం జడ్జి మహమ్మద్ ఉమర్ , సెకండ్ ఏడీఎం జడ్జి జాకియా సుల్తానాలతో పాటు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, కార్యదర్శి రామకృష్ణ, సీనియర్ న్యాయవాదులు నాగార్జున,వెంకట్రావు, పి. పి సిలివేరు వెంకటేశ్వర్లు, ఏ జి పి సంపేట సుధాకర్ పాల్గొన్నారు.



# మలిదశ ఉద్యమకారులకు ఘన సన్మానం

## తెలంగాణ రక్షణ సేన పార్టీ

**ఆలేరు జూన్ 2 (ప్రజా జ్యోతి)**



జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం తెలంగాణ మలిదశ ఉద్యమకారులు ఎర్ర జాన్సన్, పూల నాగయ్య, తమ్మిడి పద్మారావు, మొగుళ్ళ దేశాయి రెడ్డి, ఆడెపు బాలస్వామి,మందుల విజయలను తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపు మేరకు ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ కందడి మణిపాల్ రెడ్డి పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ లోజరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా తెలంగాణ అమరవీరుల స్థూపంతో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, తెలంగాణ ఉద్యమ రథసారథి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు మలిదశ ఉద్యమకారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ కందడి మనిపాల్ రెడ్డి మాట్లాడుతూప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 1997 నుండి అనేక కష్ట, నష్టాలను ఓర్చి ఉద్యమించి రాష్ట్రాన్ని సాధించి ఇలాంటి ఫలాలను పొందని ఉద్యమ నాయకులను గుర్తించి ఘనంగా సన్మానించాలనేకవితక్క పిలుపు మేరకుయాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నిజాయితీగల ఉద్యమ నాయకులను గుర్తించడంలో అప్పటి కెసిఆర్ ప్రభుత్వం, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా రేవంత్ సర్కార్ నిజమైన నిజాయితీగల ఉద్యమకారులను గుర్తించి స్వతంత్ర సమరయోధులుగా గుర్తించి పింఛన్, హెల్త్ కార్డు, 250 గజాల ప్లాటు ఇచ్చి గౌరవించాలని ఆయన డిమాండ్ చేశారు.

# తెలంగాణ సాధనలో కేసీఆర్ పాత్ర చిరస్మరణీయం

**ఆలేరు జూన్ 2 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సాయిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సాయిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు పోరాడి కోట్లాది ప్రజల ఆకాంక్షను సాకారం చేసిన పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి సేవలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధనకు నాయకత్వం వహించిన మహోన్నత నాయకుడు కేసీఆర్ గారేనని కొనియాడారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం సాగునీరు, వ్యవసాయం, సంక్షేమం, విద్య, వైద్యం తదితర రంగాల్లో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చిరస్మరణీయమని తెలిపారు.
అలాగే ఆలేర్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి



చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గారి నాయకత్వం పార్టీ శ్రేణులకు స్ఫూర్తిదాయకమని సుధీర్ కుమార్ అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆమె ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఆయన, తెలంగాణ ప్రజల ఆశయాల సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజని బాల్ రాజ్, ఉదరి రాములు, బండి శ్రీనివాస్ ఇంజరాజు,కొంద చంద్రారెడ్డి, అంజద్,గోపు మహేందర్ రెడ్డి, ముద్దెపాక లక్ష్మయ్య, ముద్దేపాక నరసయ్య,బొప్పాపురం వెంకటేష్, ముద్దెపాక నరేందర్, మక్బూల్, బొడ్డు మహేందర్, పిల్లిట్ల శేషాద్రి, కుండే మల్లేష్, ఆలేటి నరసయ్య, అల్వాల శాంతి కుమార్, ఆలేటి కర్నాకర్, బోగారం మురళి, మైల శ్రావణ్ కుమార్, గంగాధరి ఉప్పలయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడం సరికాదు

**కోదాడ టౌన్, జూన్ 2 (ప్రజా జ్యోతి):**

రాజకీయ ఉనికి కోసం నేతలు ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడం మానుకోవాలని తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు, మాజీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఓరుగంటి ప్రభాకర్ లు హితవు పలికారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణలో ఆంధ్ర నాయకుల పెత్తనం అంటూ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు.
?ఆంధ్ర నాయకుల పెత్తనమంటూ కవిత మాట్లాడడం వెనుక రాజకీయ స్వార్థం దాగి



ఉందన్నారు. తెలంగాణ గడ్డపైనే తెలుగుదేశం పార్టీ పుట్టిందని అలాంటిది ఇక్కడి మా నాయకుల విగ్రహాలను తొలగించి ఆంధ్రకు పంపిస్తామంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా ఎక్కడైనా సభలు పెట్టుకునే హక్కు రాజ్యాంగం కల్పించిందని స్పష్టం చేశారు. ఓట్ల కోసం, సీట్ల కోసం ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టొద్దని సూచించారు.అనంతరం నియోజకవర్గ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు సాతులూరి గురవయ్య, కొల్లు సత్యనారాయణ, బండ్లమూడి వెంకటేశ్వరరావు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నిడమనూరు,జూన్ 02(ప్రజాజ్యోతి):**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం నిడమానూరు మండలంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.నిడమనూరు మున్సిపుల్ కోర్టు లో జడ్జీ పృథ్వీ రాజ్ ,స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో హిమబిందు, నిడమానూరు మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం,తహశీల్దార్ కార్యాలయలో తహశీల్దార్ కృష్ణయ్య,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ విజయ్, సబ్ రిజిస్ట్రార్ దేవానంద్,ఎస్టివో కార్యాలయంలో వెంకట్ రెడ్డి,ఐబి డీఈ శ్రీనివాస్ లతో పాటుగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలు , ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో జెండా ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు. గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,డిప్యూటీతహశీల్దార్ జే. ఈశ్వర్ ,మల్లికార్జున్ ,రెవెన్యూ ఇన్స్ స్పెక్టర్ ఆర్ఐ డి.రాజవిక్రమార్క,ఆర్ ఐ సందీప్, సీనియర్ అసిస్టెంట్ టివి మోహన్ కృష్ణ,సర్వేయర్ విజయ్, జూనియర్ అసిస్టెంట్ హఫీజ్,బి సైదులు ,బి.ఆంజనేయులు,



సిహెచ్ జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మేరెడ్డి వెంకట రాహుల్, ఎడవెల్లి వల్లభరెడ్డి, మేరెడ్డి వెంకట్ బాబు, కొండా శ్రీనివాస్ రెడ్డి, ముంగి శివ మారయ్య, నర్సింగ్ విజయ్ కుమార్, ఉన్నం సత్యనారాయణ,బొల్లం శ్రీను,ఉన్నం వీరయ్య,చిన్న వెంకటేశ్వర్లు, మార్కెట్ డైరెక్టర్ లు, సర్పంచ్ లు చెరక సంధ్య శీను, శేషరాజు సంధ్య శ్రీనివాస్, ఐతగోని మధు గౌడ్,తెరపాటి శంకరయ్య, మోసాల శ్రీను, అల్లంపల్లి కృష్ణ,రూపని పుష్పలతకృష్ణయ్య,మైసయ్య, మేరెడ్డి వెంకటరమణ, మెరుగు శీను, అల్లంపల్లి ప్రసాద్, కృష్ణ, వెంకటయ్య, తదితరులు ,పాల్గొన్నారు.

# 11 కోట్ల అప్పుల వివాదం జితేందర్ రెడ్డి ఇంటి ముందు బాధితులు టెంట్ వేసి ఆందోళన

### తమ కష్టార్జితం తక్షణమే ఇప్పించాలని రైతుల వేడుకోలు

### రోడ్డున పడ్డామంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇంటి ముందే రైతుల ధర్నా





**కోదాడ టౌన్,జూన్ 2 (ప్రజా జ్యోతి):**

కోదాడ సమీపంలోని శ్రీరంగపురంలో ఇరిగేలా జితేందర్ రెడ్డి చేతిలో మోసపోయిన బాధితులు మంగళవారం ఆందోళన బాట పట్టారు. తమకు రావాల్సిన సుమారు 11 కోట్ల రూపాయల అప్పులను తక్షణమే ఇప్పించాలంటూ సదరు రియల్ ఎస్టేట్ వ్యాపారి జితేందర్ రెడ్డి ఇంటి ఎదుట టెంట్ వేసి బైఠాయించారు.వ్యవసాయ పెట్టుబడుల కోసం, పిల్లల పెళ్లిళ్ల కోసం దాచుకున్న డబ్బులు తిరిగి రాకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. మా డబ్బులు మాకు ఇప్పించే వరకు ఈ టెంట్ తీసేది లేదు ఇక్కడి నుంచి కదిలేదే లేదు అని ఆందోళన చేపట్టారు.నమ్మి అప్పులు ఇస్తే, చివరకు చేతులెత్తేసి ఐపీ (దివాలా) నోటీసులు పంపడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెక్కలు ముక్కలు చేసుకుని దాచుకున్న సొమ్ము పోవడంతో తాము రోడ్డున పడ్డామని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. నిందితుల నుంచి సొమ్మును రికవరీ చేసి, తమకు తక్షణమే న్యాయం చేయాలని బాధితులు పోలీస్ అధికారులను వేడుకుంటున్నారు. విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బాధితులకు సర్దిచెప్పి అక్కడ నుంచి పంపించి వేశారు.

# అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

**కోదాడ టౌన్, జూన్ 2 ( ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో 199 వ మంగళవారం ను పురస్కరించుకుని భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమన్ని ఆలయ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దాతలు పైడిమర్రి సతీష్ జ్ఞాపకార్థం తల్లి వినోద, కృష్ణయ్య జ్ఞాపకార్థం సతీమణి విజయలక్ష్మి, కాంపాల్లి శ్రీను, కవిత ఇతర దాతలు సహకారంతో ఆలయ కమిటీ సభ్యులు అన్నదానాన్ని ప్రారంభించారు. ఆంజనేయ స్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, అన్నదాన నిర్వాహకులుడి.హనుమంతరావు,వి.కృష్ణమూర్తి,సెక్రటరీ తిరుపతయ్య,శిరీష,బ్యాటరీచారి ఉమామహేశ్వరరావు,పెద్ది శేషు,ఆకుల పుల్లారావు,క్రాంతి బిఎల్ఎన్ రెడ్డి బి. సత్యం,వి.రామారావు,కె రవి కుమార్,డాక్టర్ శ్రీకాంత్,పీ శ్రీనివాసరావు రామకృష్ణ పవన్,సతీష్,రంగా.శ్రీను,ప్రకాష్,లక్ష్మారెడ్డి, నరేష్, గాంధీ, వి.రాంప్రసాద్, వెంకటకృష్ణ, మిశ్రా పాల్గొన్నారు.



# ప్రభుత్వ వైద్యశాలలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కోదాడ టౌన్,జూన్ 2 (ప్రజా జ్యోతి):**

కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దశరథ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నాడు మలిదశ తెలంగాణ ఉద్యమంలో డాక్టర్స్ జేఏసీ తరఫున తాము చేసిన దీక్షలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఎందరో త్యాగాల ఫలంగా సిద్ధించిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతోనే నేడు ప్రజలందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ?రాష్ట్ర ప్రభుత్వ చొరవతో కోదాడ ప్రభుత్వ వైద్యశాల కార్పొరేట్ స్థాయిలో రూపుదిద్దుకుంటోందని డాక్టర్ దశరథ తెలిపారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రత్యేక కృషి వల్ల రూ. 26 కోట్లతో ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. నియోజకవర్గ ప్రజల కోసం సిటీ స్కాన్ యంత్రంతో పాటు అధునాతన వైద్య సౌకర్యాలను అందుబాటులోకి రానున్నాయన్నారు. అతి త్వరలోనే 42 మంది వైద్యులతో కోదాడ ఆసుపత్రిలో ప్రజలందరికీ పూర్తిస్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందబోతున్నాయని ఆయన వెల్లడించారు. ఈ వేడుకల్లో డాక్టర్ నరసింహ నాయక్, షఫీ, సిస్టర్ మంగమ్మ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కోదాడ టౌన్, జూన్ 2 ( ప్రజా జ్యోతి):**

కోదాడ మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పట్టణ ప్రజలకు, మున్సిపల్ కౌన్సిలర్లకు, సిబ్బందికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చిందని ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుతో కోదాడ పట్టణం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని స్పష్టం చేశారు. మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల సహకారంతో మౌలిక వసతుల కల్పనతో పాటు పట్టణ



సుందరీకరణకు మున్సిపల్ పాలకమండలి నిరంతరం కృషి చేస్తోందన్నారు. రాబోయే రోజుల్లో పట్టణాన్ని మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, కమిషనర్ రమాదేవి, కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు



కోదాడ టౌన్, జూన్ 2 ( ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన పార్టీ శ్రేణులకు, నియోజకవర్గ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అమరవీరుల త్యాగాల ఫలంగా, సోనియా గాంధీ చొరవతోనే ప్రత్యేక తెలంగాణ సాకారమైందని ఈ సందర్భంగా పలువురు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ, నాయకులు వెంకటరత్నం బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, చింతలపాటి శ్రీనివాసరావుతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమరుల ప్రాణ త్యాగ ఫలితం..మన తెలంగాణ..!!

## - మున్సిపల్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన చైర్మన్ చింతల చంద్రారెడ్డి



హాలియా,జూన్2(ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హాలియా పట్టణం మున్సిపాలిటీలో వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు ప్రతీకగా నిలిచిన తెలంగాణ



రాష్ట్ర ఆవిర్భావాన్ని స్మరించుకుంటూ ప్రజాప్రతినిధులు అధికారులు వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా హాలియా మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి జాతీయ జెండాని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు.అనంతరం బస్టాండ్ ఎదురుగా ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతాన్ని ఆలపించి అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన వీరుల త్యాగల ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.రవీందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు,బొంగరాల యేసు రాజు,దేపావత్ ప్రసాద్ బాబు,కౌన్సిలర్ సలహాదారులు నకిరేకంటి సైదులు,మజాహర్ మొహినుద్దీన్,పిల్లి ఆంజనేయులు,ఎడవల్లి రంజిత్,కో ఆప్షన్ సభ్యులు వర్కాల శేఖర్ రెడ్డి,మహమ్మద్ రషీద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం రమణయ్య,కూన్ రెడ్డి కృష్ణారెడ్డి, పాండు నాయక్,వర్కాల శ్రీనివాస్ రెడ్డి,షేక్ నసీరుద్దీన్,గౌస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ పెంటయ్య సేవలు అభినందనీయం

## మూగజీవాల వైద్యుడు డాక్టర్ పెంటయ్యకు ఘన సన్మానం

కోదాడ టౌన్, జూన్ 2 (ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కోదాడ పట్టణంలోని తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో వేడుకలు ఘనంగా జరిగాయి. సంఘం అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మూగజీవాలకు విశిష్ట సేవలు అందిస్తున్న వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి. పెంటయ్యను సంఘం పక్షాన రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య ఘనంగా సన్మానించారు. ?ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ డాక్టర్ పెంటయ్య ఒక జాతీయ అవార్డు, మూడు రాష్ట్ర అవార్డులతో పాటు 14 జిల్లా అవార్డులు అందుకోవడం ఆయన నిరంతర కృషికి నిదర్శనమన్నారు. మానవ వైద్యుల సహకారంతో పశువులకు అరుదైన శస్త్రచికిత్సలు చేసిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు.సమాజంలో పశువుల పట్ల



మానవత్వంతో వ్యవహరించాలని, పశుగ్రాసం, మేత విషయంలో రైతులు జాగ్రత్తలు వహించాలని డాక్టర్ పెంటయ్య కోరారు. ఈ కార్యక్రమములో కోదాడ యూనిట్ కార్యదర్శి పందిరి రఘువర ప్రసాద్,ఆర్థిక కార్యదర్శి తమ్మనబోయిన వీరబాబు, అసోసియేట్ అధ్యక్షులు వరకాల జానయ్య, ఉపాధ్యక్షులు గులాం యస్థని, భ్రమరాంబ,హాజీ నాయక్, జగిని శంభయ్య, తిరుపతమ్మ, బాలేమియా తదితరులు పాల్గొన్నారు.

# టీజీఎంఎస్ నిడమనూరుకు పర్యావరణ ప్రశంసా పత్రం:

నిడమనూరు,జూన్ 02(ప్రజాజ్యోతి):తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న నల్గొండలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పీఎం తెలంగాణ మోడల్ స్కూల్ (టీజీఎంఎస్),నిడమనూరుకు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టిజిపిసిబి)ఆధ్వర్యంలో ప్రశంసాపత్రాన్ని తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ల చేతుల మీదుగా నిడమనూరు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నిర్మల కు ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం-2026కు ముందుగా నిర్వహించిన వేసవి శిబిరాల్లో విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు పాఠశాల చేపట్టిన వినూత్న కార్యక్రమాలకు



గుర్తింపుగా ఈ పురస్కారం అందజేశారు. అదేవిధంగా పర్యావరణ గేయాలు, నాటికలు, ఆటలు,అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ బాధ్యతను పెంపొందించడంలో పాఠశాల విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా పీఎం టీజీఎంఎస్ నిడమనూరు ప్రిన్సిపాల్ బి. నిర్మల మాట్లాడుతూ గుర్తింపు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పర్యావరణ పరిరక్షణలో గర్వకారణమని, విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యాన్ని మరింత పెంపొందించే కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు.

# మండల వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలు

సంస్థాన్ నారాయణపురం,

జూన్ 02, (ప్రజాజ్యోతి) : తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద, రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండల తహసీల్దార్ కార్యాలయం లో తాసిల్దారు శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్సై జగన్, సంస్థాన్ నారాయణపురం గ్రామపంచాయతీ వద్ద సర్పంచి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, ఇతర ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు, కాలేజీలు పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు, గ్రామ పంచాయతీల వద్ద సర్పంచులు జాతీయ పతాకాలను ఎగురవేసి నివాళులర్పించారు. గ్రామ పంచాయతీల వద్ద సిబ్బందిని చాలు వాళ్ళతో సర్పంచులు సన్మానించి వారికి సబ్బులతో పాటు ఇతర సామాగ్రిని అందజేశారు. అనంతరం నారాయణపురం గ్రామపంచాయతీ లో ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అనే అంశంపై ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులతో చర్చ గోష్టి నిర్వహించారు. ఇందులో పలువు రు ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మూడోసారి శ్రీను నాయక్ కే మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవా..?

### మండల అధ్యక్ష పదవి పై ఆగ్రహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

### పార్టీ కోసం పనిచేసే వారికి పదవులు ఇవ్వడం లేదని ఆరోపణ

### ప్రభుత్వ ఉద్యోగి భద్రగోని నరసింహా కాంగ్రెస్కు అంతర్గత సలహాదారా అని నిలతీత

### కాంగ్రెస్ కండువా కప్పుకొని రాజకీయాలు చేయాలని ఉద్యోగి నర్సింహకు డిమాండ్

### ఉద్యోగి నరసింహ పై గతంలోనూ ఐఎన్టియుసి నాయకుని ఆరోపణలు

### సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్న అధ్యక్ష పదవి వివాదం

### అంతర్ మదనంలో పలువురు నేతలు..?

**సంస్థాన్ నారాయణపురం,**

జూన్ 02, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి కాంగ్రెస్ పార్టీలో అంతర్గత చిచ్చు రేపుతున్నది. మూడోసారి ఒకే వ్యక్తికి అధ్యక్ష పదవి ఇవ్వడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులలో ఆగ్రహం వ్యక్తం అవుతున్నది. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మండలంలో అధ్యక్ష పదవిని నడిపించే నాయకులే కనిపిస్త లేరా అని నిలదీస్తున్నారు. మండలంలోని డాకు తండా సర్పంచ్ కరంతోతు శ్రీను నాయక్ కు మూడోసారి మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవిని సోమవారం నాడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం నిత్యం పనిచేస్తున్న అనేకమంది నాయకులు ఉండగా ఒకే వ్యక్తికి మూడుసార్లు అధ్యక్ష పదవి ఎలా ఇస్తారని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని నిలదీస్తున్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీని అంతర్గతంగా ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగి అయిన భద్రబోయిన నరసింహ తో ఎలా నడిపిస్తారని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని ప్రశ్నిస్తున్నారు. రెండు రోజులుగా ఈ విషయమై వాట్సాప్ గ్రూప్ లలో కొందరు కాంగ్రెస్ నాయకులు నిలదీస్తూ ప్రశ్నిస్తున్నారు. సోషల్ మీడియా గ్రూపులలో ప్రచారం జరుగుతుండడంతో కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర పార్టీల లోను



దీనిపై చర్చలు జరుగుతున్నాయి. ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న నరసింహ అంతర్గతంగా కాకుండా బహిరంగంగా కాంగ్రెస్ కండువా కప్పుకొని రాజకీయాలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మండలంలో అనేకమంది కాంగ్రెస్ నాయకులు ఉండగా సర్పంచ్ పదవి ఉండగానే కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్ష పదవిని మూడోసారి ఎలా ఇస్తారని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ మండల సమావేశం పెట్టి బహిరంగంగా అధ్యక్షున్ని ఎన్నుకోవాల్సి ఉండగా ప్రభుత్వ ఉద్యోగి నరసింహ కు ఇష్టమైన వ్యక్తుల పేర్లనే ఎవరికి తెలియకుండా అంతర్గతంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి సిఫారసు చేస్తున్నాడని ఆరోపించారు. గతంలోనూ ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రజ్ఞా నాయక్ సైతం ఉపాధ్యాయుడు నరసింహపై ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా అనేకమంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తమకు పార్టీలో ప్రాధాన్యత దక్కడం లేదని ఆగ్రహంతో ఉన్నారు. గత పది ఏళ్లుగా తాము పార్టీ కోసం టిఆర్ఎస్ ప్రభుత్వంతో పోరాటం చేశామని తీరా ప్రభుత్వం వచ్చాక తమను పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాము కేవలం నాయకులు వచ్చినప్పుడు జేజేలు కొట్టడానికి పనికి వస్తున్నామని పదవులు మాత్రం వారికి ఇష్టమైన వ్యక్తులకు ఇస్తున్నారని బడుగు బలహీన వర్గాల నాయకులను పట్టించుకోవడంలేదని అంతర్ మదనం చెందుతున్నారు. మండల అధ్యక్ష పదవి విషయంలోనూ అనేకమంది నాయకులు అంతర్గతంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కొందరు మాత్రమే బహిరంగంగా సోషల్ మీడియా ద్వారా విమర్శలకు దిగుతుండడం విశేషం. కాంగ్రెస్ పార్టీలో ఇలా జరుగుతుండడం పట్ల సీనియర్ నాయకులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## నకిరేకల్ లో నిర్వహించే జిల్లా మహాసభను విజయవంతం చేయాలి...



నిడమానూరు,జూన్ 02(ప్రజాజ్యోతి)ః జూన్ 3న బుధవారం నకిరేకల్ లో నిర్వహించే తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్(ఐజేయూ) జిల్లా మహాసభను జర్నలిస్ట్ మిత్రులు హజరై విజయవంతం చేయాలని నిడమనూరు ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కూన్ రెడ్డి బాలకోటి రెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా మహాసభలో జర్నలిస్టుల సమస్యలపై చర్చించడంతో పాటు, వాటి పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. గ్రామీణ జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో టీయుడబ్ల్యూజే (ఐజేయూ) సభ్యులు ఉమ్మడి వెంకట్ రెడ్డి,బత్తుల సూరయ్య, వక్కంటి అరుణ్, అట్టెం రవిందర్ , చీదళ్ల నరహరి,జువ్వి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు రెండో విడత ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలంటూ ఎమ్మెల్యే కి సిపిఐ నేతల వినతి

**మిర్యాలగూడ, జూన్02,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా నిరుపేదలైన వారికి మాత్రమే రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల



చేస్తున్న రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా నిరుపేదలైన వారికి ఇల్లు ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లకు సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రంఅందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బిల్లా కనకయ్య, దామరచర్ల మండల సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్, వేములపల్లి మండల కార్యదర్శి జిల్లా యాదగిరి, సహాయ కార్యదర్శి ధనవత్ శాంత, జమ్ముల కోటయ్య పి. సైదులు ఉన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఆలేరు జూన్ 2 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆలేరు పట్టణంలో స్థానిక బస్టాండ్ వద్ద జాతీయ పతాకం మరియు పార్టీ జెండా కార్యక్రమాన్ని నిర్వహించి. తన ప్రాణాన్ని పణంగా పెట్టి తెలంగాణ సాధించిన తెలంగాణ జాతిపిత కెసిఆర్ ని తరతరాలు వారికి రుణపడి ఉంటామని తెలియజేస్తూ తెలంగాణ సాధనలో అమరులైన తెలంగాణ వీరులకు జోహార్లు అర్పిస్తూ. అనంతరం తెలంగాణ ఉద్యమకారులను సన్మానించడం జరిగింది .ఇట్టి కార్యక్రమం బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించినారూ. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్ గౌడ్ , కౌన్సిలర్లు పాకాల మౌనిక హరిష్. యాట శివ. బీజని కళ్యాణి మధు. ఆడపు బాలస్వామి భేతి రాములు జూకంటి శ్రీకాంత్ కందుల శ్రీకాంత్ సీస మహేశ్వరి మందుల విజయ ఎండి రియాజ్ సీస ప్రవీణ్ సీస రాజేష్ పాషికంటి శ్రీనివాస్. బింగి రవి కొలుపుల హరినాథ్ సీస సత్తయ్య చిట్టిమిల్ల వెంకటేష్ గట్టు శ్రీను అరిగ చంద్రశేఖర్ టింకు మోతే వెంకటేష్ ఎండి ఫయాజ్ కాసుల బాధ శశి ప్రీతం బి ఆర్ ఎస్ పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని మోడల్ గా తీర్చిదిద్దుతాం

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ జూన్ 02(ప్రజాజ్యోతి ప్రతినిధి): నల్గొండ జిల్లా, కనగల్ మండలం, ధర్వేశిపురం లో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని మోడల్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. తాను మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దేవాలయ అభివృద్ధికి అన్ని రకాల సహాయ, సహకారాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగానే రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద కళ్యాణమండపము, వాటర్ ట్యాంకు కట్టించడం జరిగిందని, 50 కోట్ల రూపాయల కేంద్ర రహదారుల నిధులతో నల్గొండ నుండి ధర్వేశిపురం వరకు రహదారిని నిర్మించనున్నామని, టెండర్ పూర్తయిందని రేపటినుండి పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అలాగే ధర్వేశిపురం ప్రాంతంలో ఒక పెద్ద ఇండస్ట్రీని ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు మంత్రి వెల్లడించారు. 239 కోట్ల



రూపాయలతో ధర్వేశిపురం మీదుగా గుర్రంపోడు-కొండమల్లేపల్లి- దేవరకొండ- డిండి వరకు హ్యాం రోడ్డు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మంగళవారం ఆయన ధర్వేశిపురం లోని శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం మంత్రి మాట్లాడుతూ ధర్వేశిపురం ను మోడల్ గా తీర్చిదిద్దడంలో భాగంగా త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రిని ధర్వేశిపురానికి తీసుకురానున్నట్లు తెలిపారు. ఎక్కడైనా రహదారులు బాగుంటేనే అన్ని సౌకర్యాలు ఉంటాయని చెప్పారు. రాష్ట్రంలో 1300 కోట్ల రూపాయలతో 480 రోడ్లను డబుల్ రోడ్లు చేసేందుకు టెండర్లు పూర్తి చేయడం జరిగిందని వెల్లడించారు. ధర్వేశిపురం, కనగల్ మండలం లో ఇండ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. నల్గొండ జిల్లా అభివృద్ధిలో భాగంగా ఏఎమ్మార్పీ కాలువల లైనింగ్ చేపట్టడం జరిగిందని, రానున్న 2 ఏళ్లలో ఎస్ఎల్ బీసీ సొరంగం పూర్తయితే రెండు పంటలు పండుతాయని చెప్పారు. నల్గొండ పట్టణ అభివృద్ధిలో భాగంగా 900 కోట్ల రూపాయలతో పట్టణం చుట్టూ రింగ్ రోడ్డును నిర్మిస్తున్నామని, నల్గొండ పట్టణంలో తాగునీటి ట్యాంకులతో పాటు, విద్యాభివృద్ధికి అనేక చర్యలు చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగానే బొట్టు గూడా ప్రభుత్వ పాఠశాలను అత్యంత



అద్భుతంగా కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామాలకు రోడ్లు, సిసి రోడ్లతో పాటు, డ్రైన్లు ఇవ్వనుందని ఇవన్నీ పూర్తయితే గ్రామాల రూపు రేఖలు మారుతాయని మంత్రి తెలిపారు. రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవాలయ నూతన ధర్మకర్తల మండలి అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన సిహెచ్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ధర్వేశిపురం ఎల్లమ్మ అమ్మవారి దేవాలయ అభివృద్ధికి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి ఆధ్వర్యంలో 10 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, ఇదివరకే ఐదు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని, తక్కిన 5 కోట్లతో పనులు చేపడతామని, రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారి దేవాలయాన్ని పూర్తిగా పునర్నిర్మించడం జరుగుతుందని, ధర్వేశిపురం లో అంగన్వాడీ కేంద్రాన్ని, అలాగే పాఠశాలకు వెళ్లే రహదారిని మంజూరు చేయాలని మంత్రితో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రేణుక ఎల్లమ్మ అమ్మవారి కి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు, దేవాదాయశాఖ అధికారులు మంత్రికి పూర్ణకుంభం, మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, డిఎస్పి శివరాం రెడ్డి, ఎండోమెంట్ అధికారులు, కనగల్ తహసిల్దార్ పద్మ, రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం ఈవో తదితరులు మంత్రి వెంట ఉన్నారు. కాగా ధర్మకర్తల మండలి సభ్యులు తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు.

# తెలంగాణ అభివృద్ధి, సంక్షేమానికి ప్రతీకగా నిలిచింది

## రాష్ట్ర అవతరణ వేడుకల్లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

భువనగిరి, జూన్ 2(ప్రజా జ్యోతి న్యూస్):

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక త్యాగాలు, పోరాటాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేడు దేశంలోనే అభివృద్ధి, సంక్షేమం, సుస్థిర ప్రగతికి ప్రతీకగా నిలిచిందన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యంగా అమలు చేస్తున్న 99 రోజుల "ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక" ద్వారా అన్ని శాఖల్లో గణనీయమైన పురోగతి సాధిస్తున్నట్లు తెలిపారు. పరిశుభ్రత, వ్యవసాయం, విద్య, వైద్యం, తాగునీరు, మౌలిక సదుపాయాలు, ఉపాధి, సంక్షేమ రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని విస్తరించనున్నట్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అలాగే రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల వరకు బీమా రక్షణ కల్పించే కొత్త పథకాన్ని ప్రభుత్వం తీసుకువస్తోందన్నారు. జిల్లాలో అమలవుతున్న మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతుభరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాల ద్వారా వేలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, రైతులకు ఆర్థిక సహాయం, పేదలకు గృహ నిర్మాణం వంటి కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయని వివరించారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, కాలువల నిర్మాణం, గంధమల్ల జలాశయం, రహదారుల అభివృద్ధి, విద్యా, వైద్య రంగాల పురోగతి, సంక్షేమ వసతి గృహాల




నిర్వహణ, స్వయం సహాయక సంఘాల బలోపేతం, ఉపాధి హామీ పనులు, చేనేత కార్మికులు, మత్స్యకారులు, గిరిజనులు, బీసీ, ఎస్సీ, మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులు, బ్యాంకర్లు, పోలీసు సిబ్బందికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అందరూ కలిసి పనిచేసి యాదాద్రి భువనగిరి జిల్లాను తెలంగాణలో అగ్రగామి జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్, అదనపు కలెక్టర్లు భాస్కరరావు, వెంకారెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తీ, అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్మన్ శ్రీ వాణి తదితరులు పాల్గొన్నారు.



# ఆరూరు హైస్కూల్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం

వలిగొండ, జూన్ 2(ప్రజాజ్యోతి న్యూస్)

: వలిగొండ మండల పరిధిలోని ఆరూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. పాఠశాలలో మొదటి, రెండో, మూడో స్థానాలు సాధించిన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. విద్యార్థుల విజయానికి తల్లిదండ్రుల సహకారం కూడా కీలకమని పేర్కొంటూ వారిని శాలువాలు, జ్ఞాపికలతో గౌరవించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఇతర విద్యార్థులు కూడా వీరిని ఆదర్శంగా తీసుకుని విద్యలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని ప్రతిభావంతులైన విద్యార్థులను అభినందించారు.



# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపుపై ప్రభుత్వ నిర్ణయం త్వరగా డిక్లరేషన్ చేయాలి

**మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకుడు తెలంగాణ ఉద్యమకారుల వేదిక జిల్లా అధ్యక్షులు పల్లపు బుద్ధుడు.**

చిట్యాల జూన్ 02(ప్రజాజ్యోతి ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు గౌరవం గుర్తింపునిచ్చేందుకు ప్రత్యేక కమిటీ నిర్ణయించి వాటి విధివిధానాల ద్వారా యావత్తు తెలంగాణ ఉద్యమకారులను గౌరవించే విధంగా నిర్ణయం తీసుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం పట్ల మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకుడు పల్లపు బుద్ధుడు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది ఉద్యమకారులు చేసిన త్యాగాలు, పోరాటాలకు తగిన గుర్తింపు కల్పించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న ప్రతి ఒక్కరినీ గుర్తించి గౌరవించేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. అమరవీరుల కుటుంబాలు, ఉద్యమకారులు, మేధావులు, కళాకారులు, ఉద్యోగులు, విద్యార్థులు తదితర వర్గాలకు న్యాయం జరిగేలా కమిటీ పారదర్శకంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈనెల 4న జరిగే కే కేశవరావు ప్రత్యేక కమిటీ సమావేశం విధి విధానాలు త్వరగా ప్రకటించి ఉద్యమకారులకు గుర్తింపు గౌరవం ఇచ్చే విధంగా ప్రభుత్వం ప్రకటన చేయాలని, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని చిరస్థాయిగా నిలబెట్టే ఈ నిర్ణయానికి రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చిరస్థాయిగా నిలిచి పేరు ప్రఖ్యాతలు ఉంటాయని తెలిపారు.



# డివిజన్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు









**మిర్యాలగూడ, జూన్ 02,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ డివిజన్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో,ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి జాతీయ పతాకం ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డిఓ ఎస్.రమణారెడ్డి, పోలీసు సబ్ డివిజన్ కార్యాలయంలో డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు, కోర్టు సముదాయంలో మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం.లావణ్యారాణి, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ రంగయ్య, పశువైద్యశాలలో అసిస్టెంట్ డైరెక్టర్ జె. వెంకట్ రెడ్డి, ఎన్ఎస్పీ డివిజన్ లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపినాథ్, ఆర్టిసి డిపోలో డిఎం రామోహన్ రెడ్డి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ?అనంతరం వారు మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగాల ఫలంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనిఆకాంక్షించారు. బిఆర్ఎస్ కార్యాలయంలో మిర్యాలగూడనియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, అలుగుబెల్లి అమరేందర్రెడ్డితో కలిసి జాతీయ జెండా, పార్టీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరుల త్యాగాలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కోట్లాది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన నాయకుడు కెసిఆర్ నిరంతర పోరాట ఫలితంగానే ఆరు దశాబ్దాల తెలంగాణ కల సాకారమైందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరుల సేవలను, త్యాగాలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువరని అన్నారు. అమరవీరుల స్మారక స్థూపానికి, హౌసింగ్ బోర్డులోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఆలేరు జూన్ 2 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని పెద్ద బావి చాకంపల్లి గ్రామపంచాయతీ ఆవరణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ సర్పంచ్ వెలుపుల రజిత శ్రీరాములు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వాకిటి మల్లారెడ్డి, జల్తారు రాజు, బండ రజిత, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉపేందర్, గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

**నేరేడుచర్ల**

జూన్ 02, (ప్రజాజ్యోతి): నేరేడుచర్ల మండల సోమవరం గ్రామము లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డు మెంబర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జాతీయ జెండా పతాకాన్నీ ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగిన తీరును వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామం లో కల్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్ లు పంపిణి చేయడం చాలా సంతోషం గా ఉందని తెలియచేసారు ఈ కార్యక్రమం లో గ్రామం ప్రజలు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పన్నాల శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మోత్కూరు, జూన్ 2 (ప్రజా జ్యోతి):**

మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు మంగళవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస్ రెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుండెగోని రామచంద్ర గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, యూత్ కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షులు పురుగుల నరసింహ, నాయకులు బండారు వెంకటరెడ్డి, పాలోజు శేఖరా చారి, అవిశెట్టి నాగరాజు, అవిశెట్టి రాజాలు, దశరథ, ఎడ్ల నాగరాజు పాల్గొన్నారు.



# అక్రమార్కుల 'మట్టి' ఆటలు.. అధికారుల 'గుడ్డి' మద్దతు!

- పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందించని అధికారులు
- ఆక్రమణల తీరును పరిశీలించిన సర్పంచ్, పాలకవర్గం
- కట్ట తెగితే గ్రామానికే ముంపు ముప్పు: సురుగు శ్రీనివాస్ గౌడ్

**చౌటుప్పల్ , జూన్ 2 (ప్రజా జ్యోతి ):**

దేవలమ్మనాగారం గ్రామ చెరువు ఆక్రమణల బారిన పడుతోంది. కొందరు వ్యక్తులు చెరువు శిఖం భూమిలో భారీగా మట్టి పోసి చదును చేస్తూ ఆక్రమణలకు పాల్పడుతున్నారని గ్రామ సర్పంచ్ సురుగు గౌరి ఆరోపించారు. మంగళవారం పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్థులతో కలిసి ఆమె చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. చెరువులో ఏకంగా 10 అడుగుల ఎత్తున మట్టి పోసి భూమిని చదును చేస్తున్నప్పటికీ ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పలుమార్లు చరవాణి ద్వారా ఫిర్యాదు చేసిన క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టకపోవడం బాధాకరమన్నారు. అధికారుల నిర్లక్ష్యంతోనే ఆక్రమణదారులు మరింత ధైర్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వెంటనే స్పందించి చెరువు ఆక్రమణలను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.చెరువు వద్దకు చేరుకున్న పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్థులు ఆక్రమణల తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. చెరువు గర్భంలో భారీగా మట్టి పోస్తుండటంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోతుందని, భవిష్యత్తులో సాగు, తాగునీటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకుడు సురుగు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. చెరువు లో అడ్డగోలుగా మట్టి పోయడం వల్ల సహజ జల ప్రవాహానికి అంతరాయం కలుగుతుందని అన్నారు. రానున్న వర్షాకాలంలో భారీగా వరద నీరు చేరితే చెరువు కట్టపై తీవ్ర ఒత్తిడి ఏర్పడి



తెగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కట్ట దెబ్బతింటే దిగువన ఉన్న గ్రామ ప్రాంతాలు, పంట పొలాలు ముంపునకు గురయ్యే పరిస్థితి తలెత్తుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని చెరువు హద్దులను గుర్తించి, ఆక్రమణలను తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామ ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని గ్రామస్థులు హెచ్చరించారు.



# ప్రతిభకు, సంక్షేమానికి 21.50 లక్షల విరాళం అందజేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్







**మిర్యాలగూడ, జూన్ 02,( ప్రజాజ్యోతి ):**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఎమ్మెల్యే తన సామాజిక సేవా నిరతిని చాటుకున్నారు. మారుమూల కృష్ణపట్టే తండాలో పుట్టి ఐఐటీలో ఆల్ ఇండియా 32వ ర్యాంకు సాధించిన అడవిదేవులపల్లి మండలం బంగారికుంట తండా చెందిన గిరిజన విద్యార్థి కుర్ర కృష్ణ ప్రసాద్ కు 50 వేల రూపాయల నగదు ప్రోత్సాహం అందించారు. గౌడ సంఘం భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయల చెక్కును సంఘం నాయకులకు అందజేశారు. ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ బిల్డింగ్ కు 6 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. మండలంలోని జప్తి వీరప్ప గూడెం రామాలయం నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల చెక్కును గ్రామ పెద్దలకు అందజేశారు. మొత్తంగా 21.50 లక్షల రూపాయలను విరాళంగా అందజేసి తన సేవా తత్పరతను నిరూపించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు, ప్రతిభగల విద్యార్థులకు, సామాజిక అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందించేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ భారతి రాగ్యా నాయక్, ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్, ధీరావత్ స్కైలాబ్ నాయక్, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, దేశిడి శేఖర్ రెడ్డి, నూకల వేణుగోపాల్ రెడ్డి, బెజ్జం సాయి, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**ఆలేరు జూన్ 2 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జంగస్వామి, సర్పంచ్ యాకమ్మ వెంకటేష్, మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు



భానుచందర్, మాజీ ఎంపీటీసీ అంజయ్య, మల్లేష్ రఘుపతి రెడ్డి మురళి కొండల్ శంకరయ్య భాస్కర్ యాదగిరి శ్రీకాంత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

**నాగార్జునసాగర్,జూన్ 2 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ నందికొండ పట్టణ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి.పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ పతాకాలను ఆవిష్కరించి,అమరవీరులకు నివాళులర్పిం చారు.తెలంగాణ సాధనకోసం ప్రాణాలర్పిం చిన అమరుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు,ఈ వేడుకల్లో భాగంగా
నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ కార్యాలయంలో
సూపరింటెండెంట్ ఇంజనీర్ మల్లికార్జున రావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్ట్ పరిధిలోని ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అలాగే నాగార్జునసాగర్ పట్టణ పోలీస్ స్టేషన్లో నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్,పట్టణ ఎస్ఐ సతీష్ తో కలిసి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు,ఈ సందర్భంగా పోలీసు సిబ్బందికి శు భాకాంక్షలు తెలిపారు.జెన్కో చీఫ్ ఇంజనీర్ మంగేష్ కుమార్ జాతీయ



పతాకాన్ని ఆవిష్కరించారు,విద్యుత్ రంగంలో తెలంగాణ సాధిస్తున్న ప్రగతిని ఆయన కొనియాడారు.స్థానిక బీసీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ రవికుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, విద్యార్థులకు మిఠాయిలు పంపిణీచేసి తెలంగాణ ఉద్యమ చరిత్రను వివరించారు స్థానిక ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ అటవీ శాఖ కార్యాలయంలో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు,పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని కోరారు, జెన్కో ఎస్పీఎఫ్ ఆర్ఐ ప్రతాప్ నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ఎస్పీఎఫ్ ఎస్సై రఘుబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,రక్షణ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు,నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ ప్రభుత్వ అతిథి గృహంలో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా విజయ విహార్ ఆవరణలో మువ్వన్నెల జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు,

# అమరుల త్యాగాల ఫలమే నేటి తెలంగాణ

## ధాన్యం కొనుగోలు లో జిల్లా ముందు వరుసలో ఉంది

## నల్లగొండ జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నల్గొండ జూన్ 02(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

: తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని, 13వ సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని నల్లగొండలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రోడ్లు �డ భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మాత్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, జిల్లా ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎందరో అమరవీరుల త్యాగఫలితంగా 4 కోట్ల ప్రజల 60 ఏళ్ల ప్రత్యేక రాష్ట్ర కల సాకారమైందని ఈ సందర్భంగా ఆయన



స్మరించుకున్నారు. ?ఈ సందర్భంగా మంత్రి ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ నల్లగొండ జిల్లా విప్లవాల పురిటిగడ్డ అని, సాయుధ పోరాటం నుండి మలిదశ ఉద్యమం వరకు ఈ గడ్డ సింహభాగం పాత్ర పోషించిందని కొనియాడారు. నాడు ప్రజల ఆకాంక్ష కోసం తన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా విసిరికొట్టి, ఆమరణ నిరాహార దీక్షకు దిగిన చరిత్ర తనదని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రగతి పథంలో దూసుకుపోతోందని, నల్లగొండ జిల్లాను అభివృద్ధి, సంక్షేమంలో అగ్రభాగాన నిలబెట్టే బాధ్యత తనదని ఆయన స్పష్టం చేశారు. ?రాష్ట్రంలో మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు జరుగుతున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికా" కార్యక్రమంలో భాగంగా జిల్లాలో సాధించిన వివిధ శాఖల ప్రగతి వివరాలను మంత్రి వెల్లడించారు. ?మహాలక్ష్మి పథకం: జిల్లాలో మహిళలు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటివరకు 10 కోట్ల 83 లక్షల ఉచిత ప్రయాణాల ద్వారా రూ.508.85 కోట్ల లబ్ధి చేకూరింది. రూ.500 కే గ్యాస్ సిలిండర్ పథకం కింద 2,52,963 మంది లబ్ధిదారులకు రూ.44.12 కోట్ల సబ్సిడీ అందించడం జరిగిందని తెలిపారు. యాసంగి (2025-26) సీజన్ లో క్వింటాకు రూ. 2,389 మద్దతు ధర చెల్లించి, 459 కేంద్రాల ద్వారా 7,24,033 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి నల్లగొండ జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉంచిన జిల్లా కలెక్టర్ ను మంత్రి అభినందించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే 78,650 మంది రైతుల ఖాతాల్లో రూ.1223.88 కోట్లు జమ చేశారు. రైతు భరోసా కింద వానాకాలం, యాసంగి సీజన్లలో కలిపి వందల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయబడ్డాయని అలాగే జిల్లాలో రైతు రుణమాఫీ పథకం కింద 2,33,981 మంది రైతులకు రూ.2004.83 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయని తెలిపారు. జిల్లాలో 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే 2,51,117 మంది వినియోగదారులకు జీరో బిల్లులు జారీ చేయడం జరిగింది. దీనికోసం ప్రభుత్వం రూ.184.40 కోట్ల సబ్సిడీ భరించిందని అన్నారు. మొదటి విడతలో జిల్లాకు 18,837 ఇండ్లు మంజూరు కాగా, పురోగతిలో ఉన్న గృహాలకు ఇప్పటివరకు రూ.275 కోట్లు లబ్ధిదారులకు చెల్లించారని 2,067 గృహాలు పూర్తి కాగా, రెండవ విడతలో ప్రతి నియోజకవర్గానికి మరో 2,000 ఇండ్లు ఇవ్వనున్నాట్లు ప్రకటించరు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ లైనింగ్ పనులకు రూ.54 కోట్లు, ఏ ఎన్ ఆర్, ఎస్ ఎల్ బి సి)



ప్రాజెక్టు పనులకు రూ.444 కోట్లు (హై-లెవల్), రూ.52 కోట్లు (లో-లెవల్) మంజూరు చేసి పనులు పురోగతిలో ఉన్నాయని డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ హెడ్ రీచ్ పనులకు రూ.1800 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. హైబ్రిడ్ యాన్యుటి మోడల్ (హెచ్ ఏ ఎం) కింద రాష్ట్రవ్యాప్తంగా రూ.13 వేల కోట్లతో పనులు జరుగుతుండగా, జిల్లాలో ఫేజ్-1 కింద 532.05 కి.మీ రహదారుల వెడల్పు పనులకు రూ.1457.66 కోట్లు మంజూరయ్యాయని ప్లాన్ నిధుల కింద రూ. 949.95 కోట్లు, నల్లగొండ పట్టణంలో ఘాట్ రోడ్డు నిర్మాణానికి రూ.140 కోట్లు మంజూరై పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. రూ.20 కోట్లతో నల్లగొండ ఐటిఐ ప్రాంగణంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభించటం జరిగిందని, ప్రతి నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపడుతున్నామని,మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఈ ఏడాది నుండి బి. ఫార్మసీ, లా కాలేజీ తరగతులు ఈ ఏడాది



ప్రారంభమవుతున్నాయని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడం వల్ల జిల్లాలో 11,388 మంది లబ్ధి పొందారని, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఉన్నతీకరణకు రూ.32.85 కోట్లు మంజూరయ్యాయని, రూ.40 కోట్లతో నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. 4 యూనిట్ల నిర్మాణం పూర్తయి వాణిజ్య విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమైందని రోజుకు సుమారు 76.8 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని మిగిలిన ఒక యూనిట్ పనులు 2026 జూలై నాటికి పూర్తవుతాయని తెలిపారు. నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ 'అరైవ్-అలైవ్' కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, మాదకద్రవ్యాల నిర్మూలనకు గట్టి చర్యలు తీసుకుంటోందని అన్నారు. ?జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులకు, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కి, ఎస్పీ శరత్ చంద్ర పవార్ కి, జిల్లా అధికార యంత్రాంగానికి, బ్యాంకు అధికారులకు మరియు సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్న మీడియా మిత్రులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు మరియు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ అస్తిత్వాన్ని తెలియజేసేలా విద్యార్థులతో చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. తదుపరి వివిధ శాఖలచే ఏర్పాటుచేసిన శకటాల ప్రదర్శనలను మంత్రి తిలకించారు. విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ చూపెట్టిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను మంత్రి అందజేశారు. తెలంగాణ రాష్ట్ర అమరుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం చండూరు మండలం ఉడతలపల్లి గ్రామానికి చెందిన కొరివి శ్రీదేవి-శివ దంపతులకు ఇందిరమ్మ ఇంటి గృహపత్రాన్ని మంత్రి ఈసందర్భంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మెప్మా ద్వారా లబ్ధిదారులకు 6 కోట్ల 46 లక్షల 50 వేల రూపాయల చెక్కును అందజేశారు. అంతేకాక స్త్రీ నిధి రుణాలను స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించారు. పర్యావరణంలో వేసవి శిబిరం నిర్వహణలో ఉత్తమంగా నిలిచిన జడ్పిహెచ్ఎస్ కట్టంగూరు, టీజీ ఎంఎస్ నిడమనూరు, టీజీ ఎంఎస్ మిర్యాలగూడ విద్యార్థులను జ్ఞాపికలు బహుకరించారు. చండూరు మండలం, ఉడతలపల్లి చెందిన కొరివి శ్రీదేవికి ఇందిరమ్మ ఇంటి పట్టాను అందజేశారు. డిఆర్డిఏ, గృహ నిర్మాణ, వైద్య ఆరోగ్య, గిరిజన సంక్షేమం, రవాణా, అగ్నిమాపక శాఖ ద్వారా శకటాలను రూపొందించి ప్రదర్శించారు. వివిధ శాఖల ద్వారా స్టాళ్లను ఏర్పాటు



చేయడం జరిగింది. బాల భవన్ నాగార్జునసాగర్ విద్యార్థుల నృత్య ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మంత్రి పోలీస్ సేవ పథకాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, శంకర్ నాయక్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ఆర్డీవో వై అశోక్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, స్థానిక కార్పొరేటర్ కవిత, జిల్లా అధికారులు,ఇతర ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు, హాజరయ్యారు.



# మర్రిగూడ యువకునికి భారత సైన్యంలో చోటు

**అగ్నివీర్‌గా ఎంపికైన మహమ్మద్ షబ్బీర్!**

**మర్రిగూడ మండల కేంద్రంలో మిన్నంటిన సంబరాలు**

మర్రిగూడ,జూన్ 02(ప్రజాజ్యోతి ):నల్గొండ జిల్లా మర్రిగూడ మండల కేంద్రానికి చెందిన యువకుడు మహమ్మద్ షబ్బీర్ భారత సైన్యంలో అగ్నివీర్‌గా ఎంపికై తన కలని నిజం చేసుకున్నాడు.మహమ్మద్ ముస్తఫా, మహమ్మద్ ఆసియా దంపతుల కుమారుడైన షబ్బీర్ దేశసేవ చేయాలనే బలమైన సంకల్పంతో అగ్నివీర్ నియామక పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ గౌరవప్రదమైన అవకాశాన్ని దక్కించుకున్నాడు.నా



కొడుకు దేశాన్ని రక్షించే సైనికుడిగా ఎంపికవడం మాకు ఎంతో గర్వంగా ఉంది.దేశసేవలో భాగం కాబోతున్నందుకు సంతోషిస్తున్నాం అని షబ్బీర్ తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.ఆర్మీకి ఎంపికైన విషయం తెలియగానే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఒక సాధారణ కుటుంబం నుండి కష్టపడి భారత సైన్యానికి ఎంపికైన షబ్బీర్‌ను మర్రిగూడ గ్రామ ప్రజలు, స్నేహితులు బంధువులు అభినందనలతో ముంచెత్తుతున్నారు. యువతకు షబ్బీర్ ఒక గొప్ప స్ఫూర్తిగా నిలిచాడంటూ స్థానికులు కొనియాడారు. యువకుడికి స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు శాలువాలు కప్పి, మిఠాయిలు తినిపించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్మీకి ఎంపికైన యువకుడు మాట్లాడుతూ దేశ రక్షణలో భాగస్వామ్యం కావడం నా జీవిత ఆశయం.నా తల్లిదండ్రుల ప్రోత్సాహం, స్నేహితుల మద్దతు వల్లే ఈ రోజు ఈ స్థానంలో నిలబడ్డాను.సరిహద్దుల్లో దేశ సేవ చేయడానికి అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ సర్పంచ్ వీరమళ్ళ శిరీష లోకేష్ గౌడ్, యరగండ్ల పల్లి సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్, మాజీ వైస్ ఎంపిపి కటుకూరి వెంకటేష్ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు చెరుకు శ్రీరామ్ గౌడ్, నల్ల శేఖర్ గౌడ్, ముత్తు గౌడ్, లతీఫ్, సలీం,కరీం,పాషా, హుస్సేన్ పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తవ్వకం బట్టబయలు.. మూడు లారీలు స్వాధీనం

**భూదాన్ పోచంపల్లి, జూన్ 2 (ప్రజాజ్యోతి)**

మండలంలోని దేశముఖి గ్రామ సమీపంలో అక్రమ మట్టి తవ్వకం, రవాణాపై పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని మూడు లారీలను స్వాధీనం చేసుకున్నారు. సర్వే నెం. 648/9లో ఎటువంటి ప్రభుత్వ



అనుమతులు లేకుండా మట్టిని తవ్వి తరలిస్తున్నట్లు గుర్తించారు. ప్రధాన నిందితుడు కనమోని శివశంకర్‌తో పాటు లారీ డ్రైవర్లు తంతరపల్లి కుమార్, ఒర్సు గిరి, దాసర్ల పరమేష్‌లు అక్రమ మట్టి రవాణాలో పాల్గొన్నట్లు విచారణలో తేలింది. మట్టితో లోడ్ చేసిన మూడు లారీలను స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# క్వారీలో విషాదం.. లోడర్ బోల్తా, ఇద్దరు కార్మికుల మృతి

**భూదాన్ పోచంపల్లి, జూన్ 2 (ప్రజాజ్యోతి):**

యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలోని పిల్లాయిపల్లి గ్రామ సమీపంలో గల శివగంగా అగ్రిగేట్స్ క్రషర్ మిల్ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి చెందగా, మరికొందరు గాయపడ్డారు. పోలీసుల వివరాల ప్రకారం.. క్రషర్ మిల్‌కు చెందిన హిందూస్తాన్ వీల్ లోడర్ ద్వారా డీజిల్ డ్రమ్‌లను క్వారీ ప్రాంతానికి తరలిస్తున్న సమయంలో వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనున్న గుంతలో బోల్తా పడింది. ఈ ఘటనలో లోడర్‌పై ప్రయాణిస్తున్న కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించారు. అయితే చికిత్స పొందుతూ జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన నిరంజన్, సతీష్ కుమార్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, గాయపడిన వారి వాంగ్మూలాలు నమోదు చేశారు. ప్రమాదానికి గల



కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. వాహనం సాంకేతిక లోపం, డ్రైవర్ నిర్లక్ష్యం లేదా ఇతర కారణాలు ఉన్నాయా అనే కోణంలో విచారణ కొనసాగుతోంది.

# ఘనంగా13 వ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మునుగోడు, జూన్, 2, (ప్రజా జ్యోతి )**

మునుగోడు మండల కేంద్రంలోని తెలంగాణ 13, వ, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మందుల సత్యం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాధనలో అమరవీరుల స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మదనబోయిన పరమేష్, శరత్ బాబు,నల్గొండ అంజి, వేణుగోపాల్ రెడ్డి, సురేందర్, యాదయ్య,సింగం సైదులు, లోకేష్, ద ో ట ి కరుణాకర్,శంకర్,వెంకన్న, బండారు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, రవి,మల్లేష్,సాగర్ రెడ్డి,లింగస్వామి, లింగస్వామి, , శేఖర్, బీసం నర్సింహ,ప్రవీణ్ సర్పంచ్ లు నన్నూరిభూపతి రెడ్డి, జంగిలి సాంబయ్య, ఉపసర్పంచ్‌లు ముంత మారేష్, జిట్టగోని మల్లేష్, గడగోటి రాశీబాబు, అలాగే గ్రామ శాఖలు మండల నాయకులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు హాజరయ్యారు



# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

చింతలపాలెం జూన్ 2 (ప్రజా జ్యోతి) : చింతలపాలెం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల వ్యాప్తంగా పలు మండల ప్రభుత్వ కార్యాలయాల్లో, పలు గ్రామ పంచాయతీ కార్యాలయల్లో, పాఠశాలల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చింతలపాలెం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బుసిరెడ్డి రామక్రిష్ణరెడ్డి జాతీయ జెండాను జెండాను ఎగురవేసి, అమరవీరులకు నివాళులర్పించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వివి రామచంద్ర రావు, చింతలపాలెం పోలీస్ స్టేషన్ లో ఎస్సై పరమేష్, మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో పండగ వాతావరణం నెలకొంది. ఆయా కార్యక్రమాల్లో వేములూరి రంగాచారి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, అర్ఐ ఆత్రేయ, మోర్తాల వెంకటరెడ్డి, జంగాల పుల్లయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అంబరాన్ని అంటిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, జూన్ 2 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం భూదాన్ పోచంపల్లి మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించబడ్డాయి. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్లు తదితర ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. గ్రామపంచాయతీల వద్ద సర్పంచులు జాతీయ పతాకాలను ఆవిష్కరించి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానించిన సర్పంచులు వారికి శాలువాలు కప్పి, సబ్బులు సహా నిత్యావసర వస్తువులను అందజేశారు. మండలవ్యాప్తంగా దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అభినందన సభలతో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ విజయ, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ నాగేశ్వరరావు, ఆర్ఐ వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, రాజకీయ నాయకులు, మహిళలు, యువకుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సబ్సిడీపై జీలుగ విత్తనాలు

చింతలపాలెం, జూన్ 2 (ప్రజా జ్యోతి) : ఈ వానాకాలం సీజన్‌లో పచ్చిరొట్టె ఎరువుల సాగును ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం జీలుగ విత్తనాలను 50 శాతం సబ్సిడీపై రైతులకు అందజేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి శశాంక్ ఒక ప్రకటనలో తెలిపారు. చింతలపాలెం మండలానికి 30 క్వింటాళ్ల (100 బస్తాలు) జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. 30 కిలోల బస్తా రైతు వాటా ధర రూ.2,452 మాత్రమేనన్నారు. ఒక బస్తా సుమారు 2 నుంచి 2.5 ఎకరాల విస్తీర్ణానికి సరిపోతుందని తెలిపారు. జీలుగను పచ్చిరొట్టె ఎరువుగా సాగు చేయడం వల్ల నేలలో సేంద్రియ పదార్థం, నైట్రోజన్ స్థాయిలు పెరగడంతో పాటు నేల ఆరోగ్యం మెరుగుపడి పంట దిగుబడులు అధికమవుతాయని వివరించారు. జీలుగ విత్తనాలు అవసరమైన రైతులు జూన్ 3 నుంచి పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో చింతలపాలెంలోని రైతు వేదికను సంప్రదించాలని సూచించారు.

# ఆలేరు మున్సిపల్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

**చైర్‌పర్సన్ భర్త భాస్కర్, కౌన్సిలర్ భర్త మధు మధ్య ఘర్షణ**

**పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన ఉద్రిక్తత**

**ఆలేరు జూన్ 2 ప్రజా జ్యోతి**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆలేరు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమావేశం జరుగుతున్న సమయంలో గతంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలపై మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త పేరు ఎలా నమోదు చేశారనే అంశాన్ని కొందరు కౌన్సిలర్లు ప్రస్తావించడంతో వివాదం మొదలైంది. ఈ అంశంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు మరియు ప్రజాప్రతినిధుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మాటామాటా పెరగడంతో మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త భాస్కర్ మరియు నాల్గవ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ భర్త మధు మధ్య ఘర్షణ నెలకొంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఇరు వర్గాల కార్యకర్తలు కూడా ఆందోళనకు దిగినట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఇరు వర్గాలను శాంతింపజేశారు. పోలీసుల జోక్యంతో పరిస్థితి అదుపులోకి వచ్చి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చేసి జరగకుండా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బాలమణి మాట్లాడుతూ కౌన్సిలర్ వార్డు మధు ఎన్నికైన నాటి నుంచి కావాలనే ప్రతి అభివృద్ధి పనిలో అడ్డుపడుతూ వివాదాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. శిలాఫలకంపై తన భర్త పేరు రాసిన విషయం తమకు తెలియకుండా జరిగిందని పలుమార్లు చెప్పిన వినకుండా వాదనకు దిగాడని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన అధికారిక సమావేశానికి కౌన్సిలర్ భర్త చాంబర్కి ఎందుకు వచ్చాడని సంబంధం ఏమిటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే సహకారంతో అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడుతున్న సమయంలో తన వార్డులో పనులు జరుగుతున్నాయని చెప్పి అడ్డుపడుతూ గొడవలకు దిగుతున్నారని ఆరోపించారు. మరోవైపు కౌన్సిలర్ భర్త మధు మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ ఆహ్వానం మేరకు ఆవిర్భావ దినోత్సవానికి హాజరైన అన్నారు. సమావేశంలో ప్రజా సమస్యల గురించి మాట్లాడుతున్న సమయంలో ఛాంబర్ లో నీకేం పని అని ప్రశ్నించారని అన్నారు. అక్కడ చైర్పర్సన్ కుమారుడు ఉండగా అతను ఎలా ఉండవచ్చో చెప్పాలని అనంతరం కిందకు వచ్చి కూర్చున్నానని తెలిపారు. ఆ సమయంలో చైర్మన్ భర్త భాస్కర్ కుమారుడు సాయి తేజ కలిసి తలను దుర్భాషలాడుతూ దూకుడు వివరించారని ఆరోపించారు.



# జీనుగుల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సహకార సంఘ చైర్మన్ డా.వేణుధర్ రెడ్డి

**కొండమల్లేపల్లి,జూన్ 2, (ప్రజా జ్యోతి):**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని సహకార సంఘ కార్యాలయంలో రైతులకు ఉపయోగపడే విధంగా జీనుగుల కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ జమున మాధవ రెడ్డి, సహకార సంఘ చైర్మన్ డా. దుధిపాల వేణుధర్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులు తమ పంటను మధ్యవర్తుల వద్ద కాకుండా నేరుగా కొనుగోలు కేంద్రంలో విక్రయించడం ద్వారా గిట్టుబాటు ధర పొందవచ్చని తెలిపారు.



రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రం ద్వారా రైతులకు పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించబడతాయని, తూకంలో ఎలాంటి మోసాలకు తావులేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ఆశ్రయించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమన్ రెడ్డి, సహకార సంఘ ఉపాధ్యక్షులు విష్ణుమూర్తి, సంఘ డైరెక్టర్లు నేనావత్ శంకర్ నాయక్, గ్యార శ్రీను, మారం అశోక్, నాయిని ప్రభాకర్ రెడ్డి, గుండబోయిన శ్రీనివాస్ యాదవ్, యాదగిరి రెడ్డి, సర్పమ్మ-బుచ్చయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లాలు నాయక్, కోట్ల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం నిల్వ సమస్య పరిష్కారానికి చర్యలు

**టేకుల సోమారం పూసల గోడౌన్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**వలిగొండ, జూన్ 2(ప్రజాజ్యోతి న్యూస్):**



వలిగొండ మండలంలోని టేకుల సోమారం గ్రామం వద్ద గల పూసల గోడౌన్‌ను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం సందర్శించారు. గోడౌన్‌లోని నిల్వ సామర్థ్యం, మౌలిక సదుపాయాలు, ధాన్యం నిల్వ పరిస్థితులపై అధికారులను, పర్యవేక్షకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఏడాది ధాన్యం ఉత్పత్తి అధికంగా వచ్చిందని, అయితే గత రెండు పంటల సీజన్లకు సంబంధించిన సీఎంఆర్ (కస్టమ్ మిల్డ్ రైస్)ను కేంద్ర ప్రభుత్వం సేకరించకపోవడంతో మిల్లుల్లోనే నిల్వ ఉంచాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో ప్రస్తుత పంట ధాన్యాన్ని నిల్వ చేసేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లు నెమ్మదించడానికి ప్రధాన కారణం రైస్ మిల్లుల్లో నిల్వ స్థలం లేకపోవడమేనని పేర్కొన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తక్షణమే సీఎంఆర్ బియ్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. టేకుల సోమారం పూసల గోడౌన్‌లో మూడు కంపార్ట్మెంట్లు ఖాళీగా ఉన్నాయని, గోడౌన్ యాజమాన్యంతో చర్చించి అక్కడ ధాన్యాన్ని నిల్వ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ గోడౌన్‌లో సుమారు లక్షన్నర ధాన్యం బస్తాలను నిల్వ చేసే అవకాశం ఉందన్నారు. అలాగే తిరుమలగిరిలోని మరో గోడౌన్‌లో సుమారు ఆరు లక్షల ధాన్యం బస్తాలు, కోదాడలోని కొత్త గోడౌన్‌లో మరో మూడు లక్షల ధాన్యం బస్తాలను నిల్వ చేయనున్నట్లు వెల్లడించారు. మొత్తంగా ఆరు నుంచి ఏడు లక్షల ధాన్యం బస్తాల నిల్వకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, మిల్లుల్లో ఉన్న సీఎంఆర్ ధాన్యాన్ని తరలించి ప్రస్తుత పంట ధాన్యాన్ని కొనుగోలు చేసి నిల్వ చేసేలా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన సేవా స్ఫూర్తి చాటిన ఉద్యమకారుడు భాష బోయిన వెంకన్న

**తుంగతుర్తి, జూన్ 2,(ప్రజా జ్యోతి):**

తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, యువ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్ భాషబోయిన వెంకన్న గ్రామ పంచాయతీ కార్మికుడు కాశీం తనకు ఉన్నంతలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ... తెలంగాణ సాధనలో అనేక మంది అమరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాలు కీలక పాత్ర పోషించాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని కేవలం వేడుకగా కాకుండా సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న పంచాయతీ సిబ్బంది సేవలను గుర్తించి వారికి ఈ ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. గ్రామ పరిశుభ్రత, ప్రజా సేవలో ముందుండే పంచాయతీ సిబ్బందికి సమాజం అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

